## 12

# క్రైస్తవ జీవితం జీవించడం గురించి క్రైస్తవులేమి విశ్వసిస్తున్నారు

క్రైస్తవ్యం అంటే ఏదోకొన్ని నమ్మకాల సముదాయం కాదు, అది ఒక జీవన విధానమే, ఒక వ్యక్తి బైబిలు బోధిస్తున్న ప్రతిదాన్ని నమ్మవచ్చు అంతమాత్రన అది అతనికి ఎలాంటి మేలు కలుగదు, లేదా ఆ నమ్మకాల విషయం పట్టించుకోపోయినా ఏ మంచి జరగదు సుమా!

ఏదెలావున్నా క్రొత్తగా క్రైస్తవుడైన వ్యక్తి యీ ప్రశ్నలకు ఆశ్చర్యపోతుంటాడు, "నేనెలా వ్యవహరించాలి?"; "నా విశ్వాసం నన్నెలా నడిపిస్తుంది?"; "ప్రభువు నేనేం చేయాలని కోరుకుంటాడు?"; ఈ ప్రశ్నలన్నింటికి జవాబులు లేఖన భాగాల్లో లభిస్తాయి. బైబిలు బోధిస్తున్న వాటిని అనుసరిస్తూ *మనం నమ్మేదేమంటే, ఒక దేవుని బిడ్డ నమ్మకమైన జీవితం జీవిస్తూ పరలోకాన్ని చేరుకోగలడని.*

### నమ్మకమైన క్రైస్తవ జీవితమును మనమెందుకు జీవించాలి?

క్రైస్తవులుగా, మనం దేవునికి నమ్మకమైన వారముగా జీవించడానికి ప్రేరకాలున్నాయి. ప్రభువు పట్ల, మనకున్న ప్రేమ ఆయన మనకోసం చేసిన దానిబట్టి కృతజ్ఞతా భావం యివన్ని ఆయన చిత్తమేదో సంతోషంగా చేయడానికి ప్రోత్సాహాన్నిస్తుంది. మనం రక్షణకు అర్హులముకానప్పటికి ఆయన తన కృప ద్వారా రక్షించినాడు సుమా! మొదటి శతాబ్దంలో అనేకులు యేసు యొక్క ఆహ్వానం వినగానే అనేకులు ఆయనను వెంబడించారు (మత్తయి 4:18-20; యోహాను 1:35-50), అందుచేత క్రీస్తుకు నమ్మకమైన సేవచేయడానికి మనకు దొరికిన అవకాశాన్ని బట్టి ఎంతో సంతోషించాలి.

దీనికి తోడుగా, మనం పూర్తిగా నశించిపోకుండా ఉండేందుకు నమ్మకమైన క్రైస్తవులుగా మనం జీవించాలి. విశ్వాస భ్రష్టులమవడం (పడిపోవడం) సహజంగా జరుగుతుంది. దేవునికి దూరమవడం పాపాల్లో మరల పడిపోవడం, తప్పిపోవడం క్రైస్తవుల్లో జరిగే పని సుమా! పడిపోవడం గురించి మనమెలా తెల్సుకుంటాము?

1. పడిపోడం జరుగుతుందంటు క్రొత్త నిబంధన చెబుతుంది (1 కొరింథీయులకు 9:27).
2. పడిపోవడం గురించి కూడ క్రొత్త నిబంధన హెచ్చరిక చేస్తుంది. పౌలు యిలా వ్రాస్తున్నాడు, "... తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" (1 కొరింథీయులకు 10:12; హెబ్రీయులకు 3:12 చూడుము).
3. పడిపోయిన వారిని గురించి కూడ క్రొత్త నిబంధన తెల్పుతుంది, "మీలో ధర్మశాస్త్రమువలన నీతిమంతులని తీర్చబడువారెవరో వారు క్రీస్తులోనుండి బొత్తిగా తొలగిపోయి యున్నారు" గలతీయులకు 5:4 అంటుంది. హెబ్రీ పత్రిక

6లో కూడ యిలావుంది, “ఒక సారి వెలిగింపబడి, పరలోకసంబంధమైన వరమును రుచిచూచి, పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దివ్య వాక్యమును ... అనుభవించిన తరువాత తప్పిపోయినవారు” (హెబ్రీయులకు 6:4–6).

4. పాపం చేసిన క్రైస్తవుల గురించి కూడ క్రొత్త నిబంధ తెల్పుచున్నది. మాంత్రికుడైన సీమోను విషయంలో (అపొస్తలుల కార్యములు 8:9–24 చూడండి), పేతురు ఎంతో కఠినంగా గద్దించాడు “నీ హృదయము దేవుని యెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులు లేవు. కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారు మనుస్సునొంది ప్రభువును వేడుకొనుము ఒకవేళ నీ హృదయాలోచన క్షమింపబడవచ్చును. నీవు ఘోర దుష్టత్వములోను దుర్నీతి బంధకములోను ఉన్నట్టు నాకు కనబడుచున్నదని చెప్పెను” (21–23 వచనాలు).
5. ఎవరైనా క్రైస్తవులు పడిపోయినట్లు వారిని తిరిగి పునరుద్ధరించాలంటూ క్రొత్తనిబంధన చెబుతుంది. ఈ కార్యాన్ని చేసి సాధించిన వారు “మరణమునుండి యొక ఆత్మను రక్షించును” అని చెప్పబడింది (యాకోబు 5:19, 20; గలతీయులకు 6:1 చూడుము).
6. విశ్వాస భ్రష్టత్వం గురించి క్రొత్త నిబంధన చెబుతుంది (హెబ్రీయులకు 10:26–31).

పడిపోవడం అనేది సాధ్యం కాబట్టి, క్రైస్తవులు దేవుని చిత్తాన్ని జరిగించడానికి ఎంతో ప్రయాసపడాలి.

### నమ్మకమైన క్రైస్తవులుగా జీవించడానికి మనకు కావలసినదేమిటి?

నమ్మకమైన క్రైస్తవులుగా జీవించడానికి ఒకే ఒక అవసరత యున్నదని మనం అనవచ్చు. ఉదాహరణకు, ప్రేమ కలిగి జీవించుట ప్రేమించుట అనే ఆజ్ఞను శిరసావహించుటకంటే క్రైస్తవులకు మరేది లేదు అని సంక్షిప్తంగా చెప్పవచ్చు (మత్తయి 22:37–40). మరో దృక్పథంతో మాట్లాడాలంటే, “ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడించవలెను” (మత్తయి 16:24) ఎంతో మేలైనది, క్రైస్తవ జీవితం జీవించడానికది చాలు. ఇతడు ఇలా అనవచ్చు, “కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి” (మత్తయి 6:33) లేదా “పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని” (రోమీయులకు 12:1), ఈ విధంగా ప్రభువు శిష్యులుగా ఆయన మనలనుండి ఏది కోరుచున్నాడో దాన్ని నిర్వహించగలము.

ఏదెలావున్నా, యిక్కడ మనం దేన్నయినా స్పష్టంగా గ్రాహ్యం చేసుకోవాలి. నమ్మకమైన క్రైస్తవ జీవితం ఎలా ఉంటుంది? దేవునికి యిష్టమైన జీవితం జీవించడంలో ఈ క్రింది విషయాలు నిమగ్నమైయున్నాడు:

*మన ఆలోచనాధోరణి మార్చుకోవడం.* బైబిలు ఏమని చెబుతుందంటే, “... అట్టివాడు తన అంతర్యములో లెక్కలు చూచుకొనువాడు” (సామెతలు 23:7ఎ). ఒక వ్యక్తి క్రైస్తవుడిగా

మారినప్పుడు అతడు తన ఆలోచన విషయమై బహు జాగ్రత్తగా యుండవలసియున్నది. తప్పుడు ఆలోచనలు తప్పుడు క్రియలతో సమానమైనవి అన్న సత్యాన్ని అతడు గ్రహించాలి (మత్తయి 5:22, 28). తర్వాత, అతడు తన మనస్సును సాధనంలాఉంచుటకు చెడ్డ ఆలోచనలకు దూరంగా వుండాలి "... ఏవి సత్యమైనవో ... ఏవి మాన్యమైనవో ... ఏవి ఖ్యాతిగలవో ... వాటిమీద ధ్యానముంచుకొనుడి" (ఫిలిప్పీయులకు 4:8). ఒక క్రైస్తవునిగా తాను ఆలోచించాడానికి నేర్చుకున్నట్లయితే అతడు క్రైస్తవ జీవితాన్ని జీవించుచున్న శ్రేష్ఠమైన మార్గములో యున్నట్లే.

*క్రైస్తవ స్వభావాన్ని పెంపొంద జేసుకోవడం, క్రైస్తవ గుణలక్షణాలను తనలో అలవర్చుకోవాలి.* ఒక వ్యక్తి ఏమి చేస్తున్నాడో అనేదాన్ని బట్టి క్రైస్తవ క్రమశిక్షణ అనేదాన్ని బేరిజు వేయలేం కాని అసలు అతడు/ఆమె ఏమైయున్నారో అనేదాన్ని బట్టి మరియు వారు ప్రదర్శించే వ్యక్తిత్వ లక్షణాలను బట్టి లెక్కగట్టవచ్చు. కొన్ని కొన్ని మంచి స్వభావలక్షణాలను నడవడిని అలవరచుకొనవలసిందిగా క్రైస్తవులు తరచుగా హెచ్చరింపబడుచున్నారు. ఎఫెసీయులకు 4:31, 32. ఉదాహరణగా, యిలా చెబుతుంది, "కాగా దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి" (కొలొస్సయులకు 3:12–14; మత్తయి 5:1–12 చూడు).

ఏదైనా సరే క్రైస్తవుని యొక్క గుణలక్షణాలను, నడవడికను వివరించాలంటే సూత్ర ప్రాయంగా చెప్పాలంటే, అతడు ప్రేమించే స్వభావంగల వానిగాయుండాలని చెప్పాలి. అతడు ప్రేమగల, ప్రేమించు వ్యక్తిగా జీవించాలి, అనాగా 1 కొరింథీయులకు 13:4–7లో వివరించబడిన విధానంగా:

> ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును.

దేవుని బిడ్డగా మారగానే ఒక క్రైస్తవునికి ఈ స్వభావలక్షణాలన్ని వాటంతటి అవే వచ్చి అతనిలో పడవు. ప్రార్థనద్వారా, బైబిలు పఠనం, ఎంతో భయభక్తులతో జీవితాన్ని గడుపుతూ ఆత్మీయంగా ఎదగాలి (2 పేతురు 3:18 చూడుము). ఈ విధంగా అతడు 2 పేతురు 1:5–7లోని క్రైస్తవ లక్షణాలను నమ్రతగా క్రమ క్రమంగా అలవర్చుకుంటాడు మరియు గలతీయులకు 5:22, 23 ఆత్మఫలమును ఫలిస్తాడు. ఈ విధంగా కొనసాగడంవల్ల వచ్చే ఫలితమేమంటే, అతడొక పరిపక్వతగల క్రైస్తవునిగా తీర్చిదిద్దబడతాడు, అతడు అలా కొనసాగడంవల్ల అతనికివ్వబడిన అభయమేమంటే, "మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు" (2 పేతురు 1:10).

*సంఘంతో నమ్మకత్వం కలిగియుండుట.* కొందరనుకునేదేమంటే సంఘానికి బైట వుండికూడ ఒక నమ్మకమైన క్రైస్తవునిగా జీవించవచ్చుని. సంఘానికి ఆరాధనకు తప్పక హాజరుకావాలని వాక్యం చెబుతుంది (హెబ్రీయులకు 10:24, 25). సంఘానికి కానుకలివ్వాలి (1 కొరింథీయులకు 16:1, 2), మరియు వారుకున్న వరములను (తలాంతులను)

సంఘక్షేమాభివృద్ధి కోసం వాడవలెను (1 కొరింథీయులకు 12 అధ్యాయం).[1]

*ఇతరులకు మేలు చేయాలి.* ఇతరుల కెల్లప్పుడు సహాయం చేయడంలో చురుగ్గా వుండేవారు క్రైస్తవులు. దేవుడు కూడ, అభాగ్యులు, అనాథులు, విధవరాండ్రు, కడుబీదలు, పరదేశులు అనబడిన వారిపట్ల ఎల్లప్పుడు బాధ్యత కల్గియున్నాడు. సమాజం నుండి బహిష్కరింపబడినవారు అనగా కుష్ఠువారు, పాపులు, సుంకరులు మరియు వేశ్యావృత్తిలో పట్టడిన స్త్రీ యిలాంటి వారిపట్ల క్రీస్తు ఎంతో ప్రేమతో బాధ్యతాయుతంగా స్పందించాడు - మరియు రోగులను బాగు చేశాడు. మనం కూడా అనేకులైన అభాగ్యుల యెడల దేవుని ప్రేమను కనబర్చాలి. యాకోబు యిలా వ్రాస్తున్నాడు, "తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమైన భక్తి యేదనగా - దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్ను తాను కాపాడుకొనుటయునే" (యాకోబు 1:27; మత్తయి 25:31-46; గలతీయులకు 6:10 చూడుము). బీదలకు అభాగ్యులకు మనం సహాయం చేయడంవల్ల మనం మన వెలుగును ప్రసరింపచేసిన వారమవుతాము "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి" (మత్తయి 5:16).

*ప్రధాన ఆజ్ఞకు శిరసా వహించి ముగించవచ్చు.* ప్రధానమైన ఆజ్ఞను క్రైస్తవులు శిరసావహించాలి (మత్తయి 28:18-20; మార్కు 16:15, 16). అనేక నాగరిక ప్రజల యొద్దకు వెళ్ళి సువార్త ప్రకటించడానికి అందరూ అర్హులు కాదు అంత సమర్థత వారిలో లేదు. ఏదెలావున్నా ప్రతి క్రైస్తవుడు ప్రధానమైన ఆజ్ఞను శిరసావహించాలి, పనిచేయాలి. సువార్త పని చేసే మిషనెరీలకు ఆర్థికంగా చేయూత నివ్వండి (రోమీయులకు 10:13-15), అప్పుడు అతడు సువార్తను మన ప్రాంతాల్లో సైతం సువార్త అందిస్తాడు. మెదటి శతాబ్దంలో "సమాన్యమైన" క్రైస్తవులు "సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారముచేసిరి" (అపొస్తలుల కార్యములు 8:4).

*ఈ లోక "మాలిన్యమంటకుండ" మనలను మనం కాపాడుకోవడం* (యాకోబు 1:27). యేసు క్రీస్తు శిష్యులుగా చేసేపనుల వలన లోకానికి తెలియబడినట్టు మనం కూడ మనం చేయని పనుల ద్వారా తెలియబడాలి. ఇహలోక లక్షణాలు, పాపపు స్వభావము, కార్యములను విడిచిపెట్టాలని క్రొత్త నిబంధన తరుచుగా హెచ్చరిస్తుంది. కాబట్టి పౌలు యిలా అన్నాడు, "మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు" (రోమీయులకు 12:2ఎ; 1 యోహాను 2:15, 16 చూడుము). క్రొత్త నిబంధన రచయితలు క్రైస్తవుడు మంచి పనులు చేయడానికి ఎలా ప్రోత్రాహిస్తున్నారో అలాగే వ్యతిరేకపు పనులు చేయవద్దు అని కూడ జాగ్రత్తలు చెబుతున్నాయి (ఉదాహరణకు, ఎఫెసీయులకు 4:25-5:5; కొలొస్సయులకు 3:1-4 చూడుము).

*మన జీవితంలో ప్రతి విభాగాన్ని క్రీస్తు ఆధీనంలో ఉండేలా చేసుకొనేలా జరగాలి.* సంక్షిప్తంగా చెప్పాలంటే క్రైస్తవ జీవితం అనేది క్రీస్తు ద్వారా క్రమ శిక్షణ చేయబడునది అని క్రొత్త నిబంధన క్రైస్తవులకు సూచనలిస్తుంది (1) వివాహము, గృహము (ఎఫెసీయులకు 5:22-6:4; కొలొస్సయులకు 3:18-21; 1 పేతురు 3:1-7); (2) పనులు బాధ్యతలు, విధులు అనగా పనివానికి, యజమానికి వర్తించబడిన నియమ నిబంధనలు (ఎఫెసీయులకు 6:5-9; కొలొస్సయులకు 3:22-4:1; 1 పేతురు 3:18-20); (3) బైటవారితో లేక

తన పొరుగు వారితో క్రైస్తవుని నడవడి లేక వైఖరి (1 పేతురు 2:12) మరియు శత్రువుల పట్ల అతని స్పందన (మత్తయి 5:43-48); మరియు (4) ప్రభుత్వం పట్ల క్రైస్తవుని వైఖరి (1 పేతురు 2:13-17; రోమీయులకు 13:1-7; మత్తయి 22:17-21). క్రైస్తవునియొక్క జీవితంలోని ప్రతి విభాగం నడవడి ప్రభావితం చేయబడుతుండి, ఎందుకంటే అతడు క్రీస్తు అనుచరుడు కాబట్టి "క్రైస్తవ్యం అంటే ఏదో కొన్ని ప్రత్యేకమైన పనులు చేయడం కాదు; గాని అది అన్నింటిని చేయడానికి మార్గమైయున్నది."

## మనం నమ్మకమైన క్రైస్తవ జీవితాలు జీవిస్తుంటే మనం ఎప్పుడు బహుమానం పొందుతాం?

క్రీస్తు కొరకు జీవించే వారికి ఎలాంటి బహుమానం, స్వాస్థ్యం లభిస్తుందో అనేదాన్ని గురించి క్రొత్త నిబంధన తరచుగా చెబుతుంది (కొలొస్సయులకు 3:24). క్రైస్తవులకు వాగ్దానం చేయిబడిన బహుమానం గురించి రెండు జవాబులున్నాయి.

*మొదటి, ఈ జీవిత కాలంలో మనం బహుమానం పొందగలం.* క్రీస్తుకు నమ్మకమైనవారిగా జీవించడం ద్వారా మనం సమృద్ధియైన జీవితం జీవించగలం (యోహాను 10:10) – ఆత్మీయ ఆశీర్వాదాలతో నిండుకొనియున్నట్లుగా (ఎఫెసీయులకు 1:3) ఆనందంతో సమాదానాలతో కూడు కొనియుంటుంది (యోహాను 14:27; 16:33; ఫిలిప్పీయులకు 4:4, 7; కొలొస్సయులకు 3:15). క్రీస్తు నడిపించే విధానంలో జీవితాన్ని గడిపేవారు వారి వారి సమాజంలో ప్రత్యేకమైన వ్యత్యాసంగా జీవించేవారిగా వుంటారు. వారెవరిదగ్గర ఉద్యోగం చేసినా వారి యజమానికి విధేయులై చురుగ్గా నమ్మకంగా పనిచేస్తారో లోకాశలకు దూరంగా వుంటారు, శోధనలకు దూరంగా వుంటారు, ఆరాచకాలకు దూరంగా వుంటారు త్రాగుడు, జూదం, లైంగిక అలవాట్లకు దూరంగావుంటారు.

నమ్మకమైన క్రైస్తవులు, కష్టాలను ఇబ్బందులను ఎదుర్కోరు అనుకోడానికి వీల్లేదు. వారు క్రీస్తు శిష్యులైనారు కాబట్టి క్రైస్తవులు శ్రమలు, హింసలు తప్పక ఎదుర్కొంటారు (మత్తయి 5:10-12; 2 తిమోతి 3:12; 1 పేతురు 4:12-16). అపొస్తలుల కార్యముల గ్రంథంలో పరిశుద్ధులు హింసించబడడం గూర్చి అనేక ఉదాహరణలు చూస్తాం. వారు తన పిల్లలైనంత మాత్రాన దేవుడు వారికి ఈ లోకపు మేళ్ళను చేకూర్చుడాన్ని వాగ్దానం చేయలేదు. అంతేకాదు "ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతమంతులమీదను, అనితీమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు" (మత్తయి 5:45). మన శ్రమల్లో మనతో వుంటానని అభయమిస్తున్నాడు ప్రభువు (మత్తయి 28:20) మన కెలాంటి విపత్కర పరిస్థితులు సంభవించినా అవి ఆయన ప్రేమనుండి మనలను ఎడబాపవు (రోమీయులకు 8:31-39).

*రెండవది, నమ్మకమైన క్రైస్తవులు తరువాత జీవితంలో బహుమానాన్ని పొందుతారు.* యేసు యిలా చెప్పినాడు, "ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు; పది దినములు శ్రమ కలుగును; మరణమువరకు నమ్మకముగా ఉండుము నేను జీవకిరీటమిచ్చెదను" (ప్రకటన 2:10బి; మత్తయి 25:34, 46 చూడుము). పరిస్థితులు విషమించినప్పుడు కష్టాలు ముంచుకొచ్చి యిక ముందుకు చూడలేని స్థితియిక ఏమియు నిరీక్షణ లేదు అని చేతులెత్తినప్పుడు విశ్వాసంతో మన నేత్రాలు తెరచి పరలోక

పురాన్ని చూస్తూ అది మనకు నిత్యమైన నిరంతరమైన నివాసమని ఎరిగియుండాలి (ప్రకటన 21:1-4; యోహాను 14:1-3).

నమ్మకమైన క్రైస్తవ జీవితాన్ని జీవిస్తారో వారు యిహమందున మరియు నిత్యము శాశ్వతంగా ఆశీర్వాదించబడతారు అన్న సంగతి తప్పక ఎరిగి వుండాలి. దేవుని కుటుంబంలో సభ్యులముగావున్నందువల్ల మనకు నిత్య జీవమువున్న దన్న సత్యం ఈ లోకంలో మన కెంతో సంతోషం ఆదరణ కలిగిస్తున్నాయి (మార్కు 10:29, 30).

## నమ్మకమైన క్రైస్తవ జీవితం మనమెలా జీవించగలం?

పరలోక మార్గం అంత సుళువైనది కాదు (మత్తయి 7:13, 14). నిత్యజీవితానికి నడిపించే తిన్ననైన ఇరుకు మార్గంలో ప్రయాణంచేసే ప్రయత్నంలో క్రైస్తవులు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొటుంటారు. సైతానుడూ అడ్డంకులు కల్పిస్తుంటాడు, పాపంలోకి లాగుతుంటాడు, దుష్టశక్తులు వాడికి సహకరిస్తుంటాయి. లోకం లోకనివాసులు సైతం క్రీస్తు నుండి మనలను దూరంగా ఆకర్షిస్తుంటారు, లోకకార్య కలాపాల్లోకి మనలను నెట్టుకొస్తారు. అంతేగాక మన శరీర బలహీనతలను బట్టి పాపానికి లొంగిపోతున్నాము (యాకోబు 1:13-15). ప్రభువుకు నమ్మకంగా బ్రతకడం యిక కుదరనేకుదరదు అనుకున్నంతవరకు వెళ్లాల్సి వస్తుంది.

అయినప్పటికి, క్రైస్తవులు ధైర్యం తెచ్చుకొనవలెను. "నేను చేయగలను" అనే నమ్మకం దీమా వారిలో కలగాలి, క్రైస్తవ జీవితం జీవించాలంటే నేను చేయగలను అనే స్వభావంతో జీవించాలి (ఫిలిప్పీయులకు 4:13; ఎఫెసీయులకు 3:20). మనం అలాచేయగలం సుమా! ఎందుకు?

(1) *ఎందుచేతనంటే, మనకు దైవిక సహాయమున్నది.* మన మీద మనం ఆధారపడి సైతాను శోధనలను జయించలేం. ప్రభువు ఆజ్ఞలకు శిరసావహించలేము నెరవేర్చలేము, ఎలాగైనా సరే క్రైస్తవులముగా మనకై మనం సమర్థులం కాలేము సుమా!

- దేవుడు మన ప్రార్థనల నాలకించుచున్నాడు (మత్తయి 7:7-11) మరియు మన సామర్థ్యానికి మించి మనలను శోధింపనియ్యడు (1 కొరింథీయులకు 10:13). ఆయన తన ఏర్పాటును బట్టి "దేవుడు ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమీయులకు 8:28).
- క్రీస్తు మనలో జీవిస్తాడు (కొలొస్సయులకు 1:27), ఆయన ఎల్లప్పుడు మనతో యున్నాడు (మత్తయి 28:20), మనము శోధింప బడినప్పుడు మనకు సహాయం చేస్తాడు (హెబ్రీయులకు 2:17, 18), తండ్రితో మనయొక్క మధ్యవర్తిగా వ్యవహరిస్తాడు (1 తిమోతి 2:5; హెబ్రీయులకు 7:25), మరియు ఆయన మనలను బలపరుస్తాడు (ఫిలిప్పీయులకు 4:13).
- పరిశుద్ధాత్ముడు మనకు అనుగ్రహించబడినాడు (అపొస్తలుల కార్యములు 2:38; 5:32; ఎఫెసీయులకు 1:13, 14; రోమీయులకు 5:5; గలతీయులకు 4:6) మనం ప్రార్థించునప్పుడు మనకు సహాకరిస్తాడు (రోమీయులకు 8:26) మనలను బలపరుస్తాడు (ఎఫెసీయులకు 3:16).

- సంఘం మనలను ప్రోత్సాహిస్తుంది (హెబ్రీయులకు 3:12, 13; 10:24).
- దేవుని వాక్యము మన ఆత్మీయ అక్కరలను తీర్చును (2 తిమోతి 3:16, 17), మనము ఆత్మీయముగా ఎదుగుటకు మనకు సహకరించును (1 పేతురు 2:2), "పరిశుద్ధా పర్చబడిన వారితో ఒక స్వాస్థ్యాన్ని కలిగియుండుటకు" మనం ఎదుగు నట్లు చేస్తాడు (అపొస్తలుల కార్యములు 20:32).

(2) *ఎందుకంటే మనకు దైవిక క్షమాపణయున్నది.* కాబట్టి మనకు యింత గొప్ప సహాయ సహకారాలందిచబడినప్పటికి క్రైస్తవులు పాపం చేస్తారు (1 యోహాను 1:8, 10). అంతమాత్రాన మన శోధనకు లొంగినప్పుడు నిత్య రక్షణను పోగొట్టు కుంటామని అర్థమా? మనం లోపం కలిగియున్నప్పుడు దైవ క్షమాపణ చేత ఆదరించకపోతే మనం జీవిస్తున్న క్రైస్తవ జీవితానికి పొందుతున్న దైవసహాయం బలపరచబడదు. అయినప్పటికి, క్రొత్త నిబంధన ఏమని చెబుతుదంటే, క్రైస్తవులు పాపం చేసినప్పుడు తిరిగి పశ్చాత్తాప పడినట్లయితే దేవుని కృపద్వారా క్రీస్తు రక్తంద్వారా క్షమించబడగలరు (అపొస్తలుల కార్యములు 8:22), వారి పాపాలను ఒప్పుకుంటే (1 యోహాను 1:9; యాకోబు 5:16), ప్రార్థనలో దేవుని క్షమాపణను కోరినట్లయితే క్షమింపబడుదురు. హృదయపూర్తిగా దేవుని చిత్తాన్ని జరిగించడానికి మనవలన అయినంత ప్రయత్నం చేస్తుంటే మనం వెలుగులో నడిచినయెడల – అంటే, "యేసు రక్తము" ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:7).

క్రైస్తవ నిరీక్షణ అనేది కొన్ని నియమ నిబంధనల ననుసరిస్తూ ఎలాంటి తప్పులు చేయుకుండ పరిపూర్ణమైన జీవితం జీవిచడం కాదు గాని దేవుని కృపమీద ఆధారపడియుండుటయే. దేవునికృప మరియు క్రీస్తు యొక్క త్యాగం తద్వారా నమ్మకమైన క్రైస్తవ జీవితాలు జీవించిన వారికి ఏలాంటి బహుమానాలు వాగ్దానం చేయిబడినవో అవి వారు అనుభవించవచ్చు సుమా!

**ముగింపు**

అనేక క్రీడల్లో, "ఆటను కొనసాగించే" వారుండవలసియున్నది, అవతల వాళ్ల బంతినికొడుతున్నా నెట్టుకొనివెల్లుతున్నా ఆటను కొనసాగించే వారుంటే ఎంతో విజయానికి దారి తీస్తుంది. అదేవిధంగా, క్రైస్తవత్వం అంటే ఏదో రక్షించబడినంత మాత్రాన సరికాదు. ఒక్కసారి మనం పాపమునుండి రక్షించబడినప్పుడు, దేవుని బిడ్డగా మారుతా, ప్రభువు సంఘంలో ఒక సభ్యుడవయిన తరువాత క్రైస్తవ జీవితంలోకి "సాగిపోతూ" విజయవంతులమై యుండాలి. ఒక నూతన క్రైస్తవునితో యేసు యిలా చెబుతున్నట్లుగా మనం వూహించుకోవాలి, "అభినందనలు! నీవు సువార్తకు విధేయత చూపించినావు, అందుచేత నీవు రక్షించబడినావు. అందువల్ల నీవెలా ప్రారంభించావో అలాగే కొనసాగాలని నిన్ను బ్రతిమలాడుచున్నాను సమా! నాతో నీవుచేసిన ఒప్పందాన్ని కొనసాగిస్తుండు. నేను నీకు జీవ కిరీటం అనే బహుమతి అందించేవరకు జీవితమంతా నమ్మకమైన జీవితం జీవించు!"

నీ సంగతేమిటి? నీవు కొనసాగిస్తావా? నీవు గనక సరిగ్గా ప్రారంభించి యుంటే నీవు నీ పరుగును తుదముట్టిస్తావా (2 తిమోతి 4:7, 8)?

సూచనలు

[1]ప్రభువు దినమున యితరులను కలువడం కుదరక వుంటే దాని వెనుక ఏదో అనివార్య కారణం ఉండియుంటుంది. ఎవరైనా ఒకరు అనారోగ్యానికి గురైతే లేదా ఎక్కడో లోకానికి దూరంగా అజ్ఞాతంలో జీవిస్తుంటే ఉదాహరణకు ఆమెగాని అతడు గాని సంఘంతో క్రమంగా కలిసి ఆరాధించే అవకాశం కలిగియుండ లేనట్టయితే అలాంటప్పుడు తరుచుగా సమాజముతో ఉండవచ్చు.